وَلَقَدۡ وَصَّيۡنَا ٱلَّذِينَ أُوتُواْ ٱلۡكِتَٰبَ مِن قَبۡلِكُمۡ
وَإِيَّاكُمۡ أَنِ ٱتَّقُواْ ٱللَّهَ (سورة النساء : ١٣١)

ఇంకా నిస్సందేహముగా మేము మీకు పూర్వం గ్రంథం ఇవ్వబడిన వారికి మరియు మీకు కూడాను

అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని ఆదేశించాము. (4:131)

# ఆదర్శ తండ్రి యొక్క ఆసక్తికరమైన ఉపదేశం




రచయిత:

అబ్దుల్ ముహ్సిన్ బిన్ హమ్ద్ అల్ అబ్బాద్ అల్ బద్ర్ హాఫిజహుల్లాహ్

అనువాదకులు:

మౌలానా అబ్దుల్ హఫీజ్ ఉమరీ గఫరల్లాహు లహు వలి

జమీయిల్ ముస్లిమీన్

وَلَقَدْ وَصَّيْنَا الَّذِينَ أُوتُوا الْكِتَابَ مِنْ قَبْلِكُمْ وَإِيَّاكُمْ أَنِ اتَّقُوا اللَّهَ ﴿١٣١﴾ سورة النساء

**ఇంకా నిస్సందేహముగా మేము మీకు పూర్వం గ్రంథం ఇవ్వబడిన వారికి మరియు మీకు కూడాను అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని ఆదేశించాము. (4 :131)**

# ఆదర్శ తండ్రి యొక్క ఆసక్తికరమైన ఉపదేశం

**వసియ్యత్ {ఉపదేశించడం} ప్రవక్తల మరియు సలఫె సాలిహీన్ {సహాబా, తాబిఈన్, తబె తాబిఈన్} ల సున్నత్ గా ఉన్నది.ఆ గొప్ప కార్యాన్ని సజీవంగా ఉంచుతూ, సలఫ్ యొక్క నమూనా, మదీనా నబవియ్యా యొక్క ముహద్దిస్, అల్లామహ్ షైఖ్ అబ్దుల్ ముహ్సిన్ బిన్ హంద్ అల్ అబ్బాద్ అల్ బద్ర్ తమ సంతానానికి కొన్ని అమూల్యమైన హితోపదేశాలు చేశారు వాటికి "వసాయా నఫీసహ్ ఉఖాతిబు బిహా జుర్రియతీ - నఫఅహుముల్లాహ్ వ గైరహుమ్ బిహా-" అని నామకరణం చేయడం జరిగినది. అందరికీ ప్రయోజకరముగా ఉండేందుకు విలువ కట్టలేని ఈ హితోపదేశాల యొక్క తర్జుమా సమర్పిస్తున్నాము.**

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

السلام عليكم ورحمة الله وبركاته

**(మీపై శాంతి ఇంకా అల్లాహ్ యొక్క కారుణ్యం మరియు శుభాలు అవతరించు గాక)**

- **ప్రియమైన బిడ్డలారా! నా యొక్క అతిముఖ్యమైన ఉపదేశం ఏమిటంటే, మీరు అల్లాహ్ పట్ల భయభక్తులతో మెలగండి.**

**అల్లాహ్ తఆలా తదుపరి మరియు మునుపటి వారందరికీ తఖ్వా (భీతి) గురించి ఉపదేశించారు. అల్లాహ్ ఇలా సెలవిచ్చారు:**

وَلَقَدْ وَصَّيْنَا الَّذِينَ أُوتُوا الْكِتَابَ مِنْ قَبْلِكُمْ وَإِيَّاكُمْ أَنِ اتَّقُوا اللَّهَ (سورة النساء: ١٣١)

**ఇంకా నిస్సందేహముగా మేము మీకు పూర్వం గ్రంథం ఇవ్వబడిన వారికి మరియు మీకు కూడాను అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని ఆదేశించాము. (4 :131)**

**ఇహపరాలలో దక్కే సౌఖ్యాలకు మూలకారణం ఈ తఖ్వానె. దైవం సెలవిస్తున్నాడు:**

وَمَنْ يَتَّقِ اللَّهَ يَجْعَلْ لَهُ مَخْرَجًا وَيَرْزُقْهُ مِنْ حَيْثُ لَا يَحْتَسِبُ (سورة الطلاق: ٢-٣)

**మరియు అల్లాహ్ యందు భయభక్తులు గల వానికి ఆయన ముక్తి మార్గం చూపుతాడు, మరియు ఆయన అతనికి అతడు ఊహించని దిక్కునుండి జీవనోపాధి ప్రసాదిస్తాడు.(65:2-3)**

وَمَنْ يَتَّقِ اللَّهَ يَجْعَلْ لَهُ مِنْ أَمْرِهِ يُسْرًا (سورة الطلاق :٤)

**మరియు అల్లాహ్ పట్ల భయ-భక్తులు గలవానికి ఆయన అతని వ్యవహారంలో సౌలభ్యం కలిగిస్తాడు. (65:4)**

وَمَنْ يَتَّقِ اللَّهَ يُكَفِّرْ عَنْهُ سَيِّئَاتِهِ وَيُعْظِمْ لَهُ أَجْرًا (سورة الطلاق :٥)

**మరియు ఎవడైతే అల్లాహ్ పట్ల భయ-భక్తులు కలిగి ఉంటాడో, ఆయన అతని పాపాలను తొలగిస్తాడు. మరియు అతని ప్రతిఫలాన్ని అధికం చేస్తాడు. (65:5)**

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنْ تَتَّقُوا اللَّهَ يَجْعَلْ لَكُمْ فُرْقَانًا وَيُكَفِّرْ عَنْكُمْ سَيِّئَاتِكُمْ وَيَغْفِرْ لَكُمْ وَاللَّهُ ذُو الْفَضْلِ الْعَظِيمِ (سورة الانفال :٢٩)

ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉంటే, ఆయన మీకు (మంచి-చెడులను గుర్తించే) విచక్షణాశక్తిని ప్రసాదించి, మీ నుండి మీ పాపాలను తొలగించి, మిమ్మల్ని క్షమిస్తాడు. మరియు అల్లాహ్ దాతృత్వంలో సర్వోత్తముడు. (8:29)

وَاتَّقُوا اللَّهَ وَيُعَلِّمُكُمُ اللَّهُ (سورة البقرة :٢٨٢)

మరియు అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి. అల్లాహ్ మీకు నేర్పుతున్నాడు. (2;282)

❖ అదృష్టాన్ని ఇంకా సౌభాగ్యాన్ని కలిగించే మార్గాలను ఎంచుకోవాలి, మరియు దారిద్రత ఇంకా దౌర్భాగ్యాన్ని తెచ్చిపెట్టే కార్యాలకు దూరంగా ఉండాలి.

మహోన్నతుడైన సృష్టికర్త సెలవిచ్చాడు:

مَنْ عَمِلَ صَالِحًا مِّن ذَكَرٍ أَوْ أُنثَىٰ وَهُوَ مُؤْمِنٌ فَلَنُحْيِيَنَّهُ حَيَاةً طَيِّبَةً ۖ وَلَنَجْزِيَنَّهُمْ أَجْرَهُم بِأَحْسَنِ مَا كَانُوا يَعْمَلُونَ (سورة النحل :٩٧)

ఏ పురుషుడూగానీ, లేక స్త్రీగానీ విశ్వాసులై, సత్కార్యాలు చేస్తే, అలాంటి వారిని మేము తప్పక (ఇహలోకంలో) మంచి జీవితం గడిపేలా చేస్తాము. మరియు వారికి (పరలోకంలో) వారు చేసిన సత్కార్యాలకు ఉత్తమ ప్రతిఫలం తప్పక ప్రసాదిస్తాము.

فَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَرَهُ وَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ شَرًّا يَرَهُ (سورة الزلزال: ٧-٨)

అప్పుడు, ప్రతివాడు తాను, రవ్వంత (పరమాణువంత) మంచిని చేసిఉన్నా, దానిని చూసుకుంటాడు. మరియు అలాగే, ప్రతివాడు తాను రవ్వంత (పరమాణువంత) చెడును చేసిఉన్నా, దానిని చూసుకుంటాడు. (99:7-8)

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا قُوا أَنفُسَكُمْ وَأَهْلِيكُمْ نَارًا وَقُودُهَا النَّاسُ وَالْحِجَارَةُ عَلَيْهَا مَلَائِكَةٌ غِلَاظٌ شِدَادٌ لَّا يَعْصُونَ اللَّـهَ مَا أَمَرَهُمْ وَيَفْعَلُونَ مَا يُؤْمَرُونَ (سورة التحريم: ٦)

ఓ విశ్వాసులారా! మీరు మిమ్మల్ని మరియు మీ కుటుంబం వారిని, మానవులు మరియు రాళ్ళు ఇంధనం కాబోయే నరకాగ్ని నుండి కాపాడుకోండి! దానిపై ఎంతో బలిష్ఠులూ, కఠినులూ అయిన దేవదూతలు నియమింపబడి ఉంటారు. వారు అల్లాహ్ ఇచ్చిన ఆజ్ఞను ఉల్లంఘించరు మరియు వారికిచ్చిన ఆజ్ఞలనే నెరవేరుస్తూ ఉంటారు.(66:6)

❖ గుర్తుంచుకోండి మీ యొక్క ప్రతి చర్య గురించి అల్లాహ్ తఆలా కు బాగా తెలుసు, ఎలాగైతే పుణ్య కార్యం చేస్తుండగా మిమ్మల్ని చూస్తున్నాడో అలాగే పాప కార్యం చేసేటప్పుడు కూడా మిమ్మల్ని చూస్తున్నాడు. మీరు పాప కార్యము చేసేటప్పుడు ఆయన నుండి దాక్కోవడం అసాధ్యము.

అల్లాహ్ తఆల సెలవిస్తున్నారు :

أَلَمْ يَعْلَم بِأَنَّ اللَّـهَ يَرَىٰ (سورة العلق: ١٤)

వాస్తవానికి, అల్లాహ్ అంతా చూస్తున్నాడని అతనికి తెలియదా?(96:14)

يَوْمَ يَبْعَثُهُمُ اللَّـهُ جَمِيعًا فَيُنَبِّئُهُم بِمَا عَمِلُوا ۚ أَحْصَاهُ اللَّـهُ وَنَسُوهُ ۚ وَاللَّـهُ عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدٌ

(سورة المجادلة: ٦)

అల్లాహ్ వారందరిని మరల బ్రతికించి లేపి, వారు చేసిందంతా వారికి తెలిపేరోజున వారు (తాము చేసిందంతా) మరచిపోయి ఉండవచ్చు, కాని అల్లాహ్ అంతా లెక్కపెట్టి ఉంచుతాడు. మరియు అల్లాహ్‌యే ప్రతిదానికి సాక్షి. (58:6)

إِنَّ رَبَّكَ لَبِالْمِرْصَادِ (سورة الفجر:١٤)

వాస్తవానికి, నీ ప్రభువు మాటువేసి ఉన్నాడు (అంతా కనిపెట్టూ ఉంటాడు)! (89:14)

ప్రియ ప్రవక్త సల్లలాహు అలైహి వ సల్లం హదీసే జిబ్రయిల్లో ఉన్న ఇహ్సాన్ యొక్క అర్థాన్ని తెలియజేస్తూ ఇలా అన్నారు:

الإحسان أن تعبد الله كأنك تراه فإن لم تكن تراه فإنه يراك.

ఇహ్సాన్ అంటే, నీవు పరిపూర్ణ మనస్సుతో అల్లాహ్ ను చూస్తున్నట్లుగా ఆరాధించు.. ఒకవేళ నీవు ఆయనను చూడక పోయినా ఆయన నిన్ను గమనిస్తున్నాడాని గ్రహించు.

(సహీహుల్ బుఖారీ : 50)

❖ పరలోకం కోసం సిద్ధంగా ఉండండి.

పరిశుద్ధుడు ఉన్నతుడైన అల్లాహ్ సెలవిచ్చాడు:

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّـهَ وَلْتَنظُرْ نَفْسٌ مَّا قَدَّمَتْ لِغَدٍ ۖ وَاتَّقُوا اللَّـهَ ۚ إِنَّ اللَّـهَ خَبِيرٌ بِمَا تَعْمَلُونَ (سورة الحشر:١٨)

ఓ విశ్వాసులారా! అల్లాహ్ పట్ల భయ-భక్తులు కలిగి ఉండండి. మరియు ప్రతి వ్యక్తి, తాను రేపటి కొరకు ఏమి సమకూర్చు

కున్నాడో చూసుకోవాలి. మరియు అల్లాహ్ పట్ల భయ-భక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా, మీరు చేసేదంతా అల్లాహ్ ఎరుగును! (59:18)

إِنَّ إِلَيْنَا إِيَابَهُمْ ثُمَّ إِنَّ عَلَيْنَا حِسَابَهُم (سورة الحشر:٢٥-٢٦)

నిశ్చయంగా, మావైపునకే వారి మరలింపు ఉంది; ఆ తర్వాత నిశ్చయంగా, వారి లెక్క తీసుకునేది మేమే! (88:26-26)

يَوْمَئِذٍ تُعْرَضُونَ لَا تَخْفَىٰ مِنكُمْ خَافِيَةٌ (سورة الحاقة: ١٨)

ఆ రోజు మీరు (తీర్పుకొరకు) హాజరు చేయబడతారు. మీరు దాచిన ఏ రహస్యం కూడా (ఆ రోజు) దాగి ఉండదు. (69:18)

وَوَجَدُوا مَا عَمِلُوا حَاضِرًا ۗ وَلَا يَظْلِمُ رَبُّكَ أَحَدًا (سورة الكهف: ٤٩)

" తాము చేసిందంతా వారు తమ ఎదుట పొందు తారు. నీ ప్రభువు ఎవ్వరికీ అన్యాయం చేయడు. (18:49)

وَاتَّقُوا يَوْمًا تُرْجَعُونَ فِيهِ إِلَى اللَّـهِ ۖ ثُمَّ تُوَفَّىٰ كُلُّ نَفْسٍ مَّا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُونَ (سورة البقرة: ٢٨١)

మరియు మీరు తిరిగి అల్లాహ్ సమక్షానికి చేరుకోబోయే ఆ దినానికి భయపడండి. అప్పుడు ప్రతి వ్యక్తికి తన కర్మల ప్రతిఫలం ఇవ్వబడుతుంది. వారికెలాంటి అన్యాయం జరుగదు.(2:281)

وَتَزَوَّدُوا فَإِنَّ خَيْرَ الزَّادِ التَّقْوَىٰ وَاتَّقُونِ يَا أُولِي الْأَلْبَابِ (سورة البقرة: ٢٨١)

దైవభీతియే నిశ్చయంగా, అన్నిటికంటే ఉత్తమమైన సామగ్రి. కనుక ఓ బుద్ధిమంతులారా! కేవలం నా యందే భయ-భక్తులు కలిగి ఉండండి. (2:197)

❖ అల్లాహ్ మరియు ప్రవక్తకు సంపూర్ణ విధేయులుగా ఉంటూ వారి బోధనలకు అనుకూలంగా జీవితం గడపండి.

పరిశుద్ధుడు ఉన్నతుడైన అల్లాహ్ సెలవిచ్చడూ:

وَمَا كَانَ لِمُؤْمِنٍ وَلَا مُؤْمِنَةٍ إِذَا قَضَى اللَّـهُ وَرَسُولُهُ أَمْرًا أَن يَكُونَ لَهُمُ الْخِيَرَةُ مِنْ أَمْرِهِمْ ۗ وَمَن يَعْصِ اللَّـهَ وَرَسُولَهُ فَقَدْ ضَلَّ ضَلَالًا مُّبِينًا (سورة الاحزاب: ٣٦)

అల్లాహ్ మరియు ఆయన సందేశ హరుడు, ఒక విషయంలో నిర్ణయం తీసుకున్నప్పడు, విశ్వసించిన పురుషునికిగానీ లేక విశ్వసించిన స్త్రీకిగానీ ఆ విషయంలో మరొక నిర్ణయం తీసుకునేహక్కు లేదు. మరియు ఎవడైతే అల్లాహ్ మరియు ఆయన సందేశ హరునికి అవిధేయుడవుతాడో వాస్తవంగా అతడు స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడిఉన్నట్లే!(33:36)

إِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِينَ إِذَا دُعُوا إِلَى اللَّـهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ أَن يَقُولُوا سَمِعْنَا وَأَطَعْنَا ۚ وَأُولَـٰئِكَ هُمُ الْمُفْلِحُونَ وَمَن يُطِعِ اللَّـهَ وَرَسُولَهُ وَيَخْشَ اللَّـهَ وَيَتَّقْهِ فَأُولَـٰئِكَ هُمُ الْفَائِزُونَ

(سورة النور: ٥١-٥٢)

కాని వాస్తవానికి ఒకవేళ విశ్వాసులను, వారి మధ్య తీర్పుచేయటానికి అల్లాహ్ మరియు ఆయన సందేశహరుని వద్దకు పిలిచినప్పడు, వారి పలుకులు కేవలం ఇలాగే ఉంటాయి: "మేము విన్నాము మరియు విధేయత చూపాము." మరియు ఇలాంటి వారే సాఫల్యం పొందేవారు. మరియు అల్లాహ్‌కు మరియు ఆయన సందేశహరునికి విధేయత చూపేవారు మరియు అల్లాహ్‌కు భయపడి, ఆయన యందు భయ-భక్తులు కలిగిఉండే వారు, ఇలాంటి వారే సాఫల్యం (విజయం) పొందే వారు. (24:51-52)

قُلْ إِن كُنتُمْ تُحِبُّونَ اللَّـهَ فَاتَّبِعُونِي يُحْبِبْكُمُ اللَّـهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ ۗ وَاللَّـهُ غَفُورٌ رَّحِيمٌ (سورة ال عمران: ٣١)

(ఓ ప్రవక్తా !) ఇలా అను: "మీకు (నిజంగా) అల్లాహ్ పట్ల ప్రేమఉంటే మీరు నన్ను అనుసరించండి. (అప్పుడు) అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు మరియు మీ పాపాలను క్షమిస్తాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత."(3:31)

وَمَا آتَاكُمُ الرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَاكُمْ عَنْهُ فَانتَهُوا ۚ وَاتَّقُوا اللَّـهَ ۖ إِنَّ اللَّـهَ شَدِيدُ الْعِقَابِ

(سورة الحشر:٧)

మరియు ప్రవక్త మీకు ఇచ్చిన దానిని తీసుకోండి మరియు అతను మీకు నిషేధించిన దానికి దూరంగా ఉండండి. అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా, అల్లాహ్ శిక్షించటంలో చాలా కఠినుడు.(59:7)

فَلْيَحْذَرِ الَّذِينَ يُخَالِفُونَ عَنْ أَمْرِهِ أَن تُصِيبَهُمْ فِتْنَةٌ أَوْ يُصِيبَهُمْ عَذَابٌ أَلِيمٌ (سورة النور: ٦٣)

దైవప్రవక్త ఆజ్ఞను ఉల్లంఘించేవారు, తాము ఏదైనా ఆపదలో చిక్కుకు పోతారేమోననీ లేదా బాధకరమైన శిక్షకు గురిచేయబడతారేమోనని భయపడాలి. (24:63)

وَأَنَّ هَـٰذَا صِرَاطِي مُسْتَقِيمًا فَاتَّبِعُوهُ ۖ وَلَا تَتَّبِعُوا السُّبُلَ فَتَفَرَّقَ بِكُمْ عَن سَبِيلِهِ ۚ ذَٰلِكُمْ وَصَّاكُم بِهِ لَعَلَّكُمْ تَتَّقُونَ (سورة الانعام: ١٥٣)

'మరియు నిశ్చయంగా ఇదే ఋజుమార్గం కావున మీరు దీనినే అనుసరించండి. ఇతర మార్గాలను అనురించకండి. అవి మిమ్మల్ని ఆయన మార్గం నుండి తప్పిస్తాయి. మీరు భయ-భక్తులు కలిగి ఉండాలని ఆయన మిమ్మల్ని ఈ విధంగా ఆజ్ఞాపిస్తున్నాడు. (6:153)

❖ సమయాన్ని కాపాడుకోండి, దానిని మీ ఇహపరాల సాఫల్యం కోసం ప్రయోజకరమైన పనులలో కేటాయించండి, ఆరోగ్యక్షేమాలు వంటి గొప్ప వరాలను సద్వినియోగం చేసుకోండి తద్వారా ఇహపరాల సాఫల్యం, సౌభాగ్యం చేదక్కును.

దైవం ఇలా సెలవిచ్చారు:

وَلَا تَقْفُ مَا لَيْسَ لَكَ بِهِ عِلْمٌ ۚ إِنَّ السَّمْعَ وَالْبَصَرَ وَالْفُؤَادَ كُلُّ أُولَـٰئِكَ كَانَ عَنْهُ مَسْئُولًا

(سورة الاسراء: ٣٦)

మరియు నీకు తెలియని విషయం వెంటపడకు. నిశ్చయంగా చూపులూ వినికిడీ మరియు హృదయమూ వీటన్నింటి గురించి (తీర్పు దినమున) ప్రశ్నించడం జరుగుతుంది. (17:36)

مَّا يَلْفِظُ مِن قَوْلٍ إِلَّا لَدَيْهِ رَقِيبٌ عَتِيدٌ (سورة ق :١٨)

అతడు ఏ మాట పలికినా దానిపై అతని వద్ద ఒక పర్యవేక్షకుడు సిద్ధంగా ఉన్నాడు.(50:18)

ప్రియ ప్రవక్త సల్లాహు అలైహి వ సల్లం గారి ప్రవచనం:

«نِعْمَتَانِ مَغْبُونٌ فيهما كثيرٌ من الناس: الصحةُ والفراغُ»

రెండు అనుగ్రహాల పట్ల అధిక జనులు నిర్లక్ష్యం వహిస్తున్నారు, (అవి) ఆరోగ్యము ఇంకా ఖాళీ సమయము. (సహీహుల్ బుఖారి:6412)

من كان يؤمن بالله واليوم الآخر فليقل خيرًا أو ليصمت

అల్లాహ్ మరియు అంతిమ దినముపై ఈమాన్ కలిగి ఉన్న వారు మంచి మాట పలకాలి లేదా నిశ్శబ్దంగా ఉండాలి. (సహీహుల్ బుఖారి, వ ముస్లిం)

అలీ (రదియల్లాహు అన్హు) ఇలా అన్నారు:

إن الدنيا قد ارتحلت مُدبِرة وإن الآخرة قد ارتحلت مُقبِلة ولكل منهما بنون فكونوا من أبناء الآخرة ولا تكونوا من أبناء الدنيا فإن اليوم عمل ولا حساب وغداً حساب ولا عمل

లోకం వెన్ను చూపి పోతుంది, ఇంకా అంతిమ దినము ముందుకు వస్తుంది. మనుషులలో ఇహలోకాన్ని మరియు పరలోకాన్ని కోరే వారు ఉన్నారు, అయితే మీరు పరలోక ప్రియులుగా మారండి, లోకప్రియులుగా ఉండ వద్దు, ఎందుకంటే ఈ రోజు కేవలం ఆచరణ మాత్రమే

ఉంటుంది, లెక్క ఉండదు, ఇంకా రేపేమో కేవలం లెక్క తీసుకోబడుతుంది ఆచరణ కొరకు సమయం ఉండదు.

(సహీహుల్ బుఖారి, కితాబుర్రిఖాఖ్, బాబ్ ఫిల్ అమల్ వ తూలిహీ)

❖ పరస్పర వ్యవహారాలను సంస్కరించుకోండి, ఇంకా ఒకరికొకరు మృధువుగా మరియు దయాహృదయంతో మసలుకోండి, చిన్నారులపై జాలి దయా చూపండి, పెద్దల పట్ల గౌరవమర్యాదలతో మెలగండి. ఖుర్ఆన్ వాక్యం:

فَاتَّقُوا اللَّـهَ وَأَصْلِحُوا ذَاتَ بَيْنِكُمْ ۖ وَأَطِيعُوا اللَّـهَ وَرَسُولَهُ إِن كُنتُم مُّؤْمِنِينَ (سورة الانفال: ١)

కనుక మీరు అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి. మరియు మీ పరస్పర సంబంధాలను సరిదిద్దుకోండి. మీరు విశ్వాసులే అయితే, అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు విధేయులై ఉండండి. (8:1)

وَالَّذِينَ جَاءُوا مِن بَعْدِهِمْ يَقُولُونَ رَبَّنَا اغْفِرْ لَنَا وَلِإِخْوَانِنَا الَّذِينَ سَبَقُونَا بِالْإِيمَانِ وَلَا تَجْعَلْ فِي قُلُوبِنَا غِلًّا لِّلَّذِينَ آمَنُوا رَبَّنَا إِنَّكَ رَءُوفٌ رَّحِيمٌ (سورة الحشر: ١٠)

మరియు ఎవరైతే వారి తరువాత వచ్చారో! వారికి అందులో హక్కు ఉంది. వారు ఇలా అంటారు: "ఓ మా ప్రభూ! మమ్మల్ని మరియు మా కంటే ముందు విశ్వసించిన మా సోదరులను క్షమించు. మరియు మా హృదయాలలో విశ్వాసులపట్ల ద్వేషాన్ని కలిగించకు. ఓ మా ప్రభూ! నిశ్చయంగా, నీవు చాలా కనికరించేవాడవు, అపార కరుణా ప్రదాతవు!" (59:10)

❖ నిన్ను ప్రేమించే వారికోసం వారి కంటి చలువ గా మారిపో.

అల్లాహ్ తఆలా సజ్జనులైన తమ దాసుల లక్షణాలను తెలియజేస్తూ సెలవిచ్చారు:

وَالَّذِينَ يَقُولُونَ رَبَّنَا هَبْ لَنَا مِنْ أَزْوَاجِنَا وَذُرِّيَّاتِنَا قُرَّةَ أَعْيُنٍ وَاجْعَلْنَا لِلْمُتَّقِينَ إِمَامًا (سورة الفرقان: ٧٤)

మరియు ఎవరైతే, ఇలా ప్రార్థిస్తారో: "ఓ మా ప్రభూ! మా భార్యల (అ'జ్వాజ్‌ల) మరియు సంతానం ద్వారా మా కన్నులకు చల్లదనం ప్రసాదించు. మరియు మమ్మల్ని దైవభీతి గల వారికి నాయకులుగా (ఇమాములుగా) చేయి." (25:74)

ఇమామ్ బుఖారి -రహిమహుల్లాహ్- గారు తమ (సహీహ్) లో సూరతుల్ ఫుర్ఖాన్ యొక్క తఫ్సీర్ ప్రారంభంలో "హసన్ బసరీ" -రహిమహుల్లాహ్- గారి పేరుతో (ఖుర్రతు ఆయున్) యొక్క అర్థాన్ని ఈ విధంగా ఉల్లేఖించారు, "ఓ మా ప్రభూ! మా భార్యలను మా బిడ్డలను ధర్మపరంగా ఇంకా నీ విధేయులుగా ఉండేలా చేయుము, మోమిన్ యొక్క కనుచూపుల చల్లదనం, అతని ప్రియుడు అల్లాహ్ యొక్క ఆరాధనలో నిమగ్నమైనప్పుడే దక్కుతుంది.

❖ గుణవంతులతో స్నేహం చేయండి, చెడ్డవారితో స్నేహానికి దూరంగా ఉండండి.

ప్రియ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం గారి ప్రవచనం:

إنما مَثَلُ الجَلِيسِ الصالح والسُّوءِ كَحَامِلِ المِسْكِ ونَافِخِ الكِيرِ فَحَامِلُ المِسْكِ: إما أنْ يُحْذِيَكَ وإما أنْ تَبْتَاعَ منه وإما أن تجد منه رِيحًا طيبةً ونَافِخُ الكِيرِ: إما أن يحرق ثيابك وإما أن تجد منه رِيحًا مُنْتِنَةً

మంచి వ్యక్తితో మరియు చెడ్డ వ్యక్తి తో స్నేహం యొక్క ఉదాహరణ, కస్తూరి అమ్మె వ్యక్తి మరియు కొలిమి ఊదే వ్యక్తి లాంటిది, కస్తూరి అమ్మె వ్యక్తి: అందులో నుంచి నీకు బహుకరిస్తాడు, లేదా నువ్వు అతని నుండి కొంటావు, లేక పోతే అతని నుండి సువాసన పొందుతావు, ఇంకా కొలిమి ఊదే వ్యక్తి: నీ బట్టలను కాల్చేస్తాడు, లేదా నువ్వు దుర్వాసన పొందుతావు. (సహీహుల్ బుఖారి: 5534)

❖ ఖుర్ఆన్ మజీద్ ను అధికంగా పఠించడంతో పాటు దాని యొక్క భావార్థంలో లోతుగా ఆలోచించండి, చింతించండి.

మహోన్నతుడైన సృష్టికర్త ఇలా అన్నారు:

فَذَكِّرْ بِالْقُرْآنِ مَن يَخَافُ وَعِيدِ (سورة ق: ﴿٤٥﴾)

కావున నా హెచ్చరికకు భయపడేవాడికి మాత్రమే నీవు ఈ ఖుర్ఆన్ ద్వారా హితబోధ చెయ్యి. (50;45)

أَفَلَا يَتَدَبَّرُونَ الْقُرْآنَ أَمْ عَلَىٰ قُلُوبٍ أَقْفَالُهَا (سورة محمد: ﴿٢٤﴾)

వారు ఈ ఖుర్ఆన్‌ను గురించి యోచించరా? లేదా వారి హృదయాల మీద తాళాలు పడివున్నాయా? (47:24)

وَنُنَزِّلُ مِنَ الْقُرْآنِ مَا هُوَ شِفَاءٌ وَرَحْمَةٌ لِّلْمُؤْمِنِينَ ۙ وَلَا يَزِيدُ الظَّالِمِينَ إِلَّا خَسَارًا (سورة الاسراء: ﴿٨٢﴾)

మరియు మేము ఈ ఖుర్ఆన్ ద్వారా విశ్వాసులకు స్వస్థతను మరియు కారుణ్యాన్ని క్రమ-క్రమంగా అవతరింపజేస్తాము. కాని దుర్మార్గులకు ఇది నష్టం తప్ప మరేమీ అధికం చేయదు.(17:82)

وَلَقَد تَّرَكْنَاهَا آيَةً فَهَلْ مِن مُّدَّكِرٍ (سورة القمر: ﴿١٥﴾)

మరియు వాస్తవానికి మేము దానిని (ఆ ఓడను) ఒక సూచనగా చేసి వదలిపెట్టాము. అయితే, హితబోధ స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా?(54:15)

❖ నిత్యము క్రమం తప్పకుండా సమయానికి ఫర్ద్ నమాజ్ పాటించండి, ఇంకా కుదిరినంత వరకు నఫిల్ నమాజ్ లు చదవండి.అల్లాహ్ ఇలా సెలవిచ్చారు:

وَأَقِمِ الصَّلَاةَ ۖ إِنَّ الصَّلَاةَ تَنْهَىٰ عَنِ الْفَحْشَاءِ وَالْمُنكَرِ (سورة العنكبوت: ﴿٤٥﴾)

మరియు నమా'జ్ ను స్థాపించు. నిశ్చయంగా, నమా'జ్ అసహ్యకరమైన పనుల నుండి మరియు అధర్మమైన పనుల నుండి దూరంగా ఉంచుతుంది. మరియు అల్లాహ్ ధ్యానమే (అన్నిటి కంటే) గొప్పది. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.(29:45)

నమాజ్ కు ఉన్న గొప్ప స్థానం కారణంగానే కొన్ని నిర్ధారిత హదీసులలో దీనిని (ఇస్లాం యొక్క స్థంబం) అని చెప్పబడింది, ప్రళయ దినం నాడు దాసుడి యొక్క కర్మల లెక్క తీసుకునేటప్పుడు ప్రప్రథమంగా నమాజ్ గురించే అడగబడుతుంది, షరియత్ యొక్క సువర్ణ ఆదేశాల్లో చివరి కడియ కూడా నమాజె అవుతుంది, (అనగా ప్రళయదినం సంభవించక ముందు చివరి కాలం లో ప్రజలు ఇస్లామియ ఆదేశాలకు దూరమైపోతారు, చివరికి నమాజ్ పాటించడం కూడా విడనాడుతారు.) ఖుర్ఆన్ మరియు సున్నత్ ఆధారాలతో తెలిసే విషయం ఏమిటంటే పురుషులు ఫర్ద్ నమాజ్ మస్జిద్ లో జమాఅత్ తో పాటు పాటించడం తప్పనిసరి. నేను "అల్ అమ్ర్ బిల్ మారూఫ్ వన్ నహీ అనిల్ మున్కర్ మిన్ అహమ్మి అస్బాబి ఖియామిద్ దౌలతిస్ సఊదియహ్ వ బఖాయిహా"(మమ్లక సాదీ అరబ్ యొక్క స్థాపన మరియు దాని మనుగడ కోసం అతి ముఖ్యమైన కారణం మంచిని ఆదేశించడం చెడును నివారించడం) పేరుగల చిరు పుస్తకం చివర్లో ఎన్నో ఆధారాలు ప్రస్తావించాను, అది హిజ్రీ 1430 లో ప్రచురించబడినది. నమాజ్ యొక్క అంశంలోనే నేను "తహ్జీరు అహ్లిత్తాఅతి మినల్ హజయానిల్ ముస్బితి అన్ సలాతిల్ జమాఅహ్"(విధేయులైన అల్లాహ్ యొక్క దాసులారా జాగ్రత్త! జమాఅత్ తో పాటు నమాజ్ పాటించకుండా అడ్డుకునే వ్యర్థమైన. అహేతుకమైన మాటలకు దూరంగా ఉండండి) అనే అంశంతో ఒక వ్యాసం కూడా లిఖించాను.

❖ మొబైల్ ఫోన్, కంప్యూటర్, ఇతరేతరాలను ప్రయోజకరమైన కార్యాలలో ఉపయోగించండి. గుర్తుంచుకోండి వాటి దురుపయోగం వల్ల మీ కళ్ళపై, మీ హృదయాలపై తెర పడిపోతుంది, ఇంకా ఇహపరాలలో నష్టం మరియు దుష్పరిణామం ఎదురుకుంటారు.

అల్లాహ్ జల్ల షానుహు సెలవిస్తున్నారు:

فَإِنَّهَا لَا تَعْمَى الْأَبْصَارُ وَلَـٰكِن تَعْمَى الْقُلُوبُ الَّتِي فِي الصُّدُورِ (سورة الحج: ٤٦)

వాస్తవమేమిటంటే వారి కన్నులైతే గ్రుడ్డివికావు, కాని ఎదలలో ఉన్న హృదయాలే గ్రుడ్డివయిపోయాయి.(22:46)

నేను ఒక వ్యాసం రాసాను దాని అంశము "ఇహ్జరూ అమ బసాయిరికుం వ అబ్సారికుం బి నజ్రికుం ఫిల్ జవ్వాలాత్ వ షిబ్హాహా అయ్యుహాల్ ముస్లిమూన్" (ఓ ముస్లింలారా! జాగ్రత్త! మొబైల్ ఫోన్ ఇంకా అటువంటి వాటిని దురుపయోగం చేసి మీ కల్లను ఇంకా మనుసులను గ్రుడ్డిదిగా చేసుకోకండి.)

❖ షైఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్ మరియు షైఖ్ ముహమ్మద్ బిన్ సాలెహ్ అల్ ఉసైమిన్ -రహిమహుమల్లాహ్- వారి లాంటి గొప్ప ధార్మిక విద్వాంసుల యొక్క పుస్తకాలను అభ్యసించండి ఇంకా వారి ప్రశంగాల ద్వారా మంచి లాభాన్ని పొందండి.

❖ నా కుటుంబానికి చెందిన మహిళలారా! షరియత్ ఆదేశానుసారం పరదా పాటించండి, మీ ముఖాలను గైర్ మహ్రమ్ [పరపురుషుల] ఎదుట దాయండి ఇంకా వారితో కలిసిమెలిసి ఉండకండి. ధార్మిక విద్వాంసులు, అరబీ భాష, సాహిత్య నిపుణులు చెప్పే విషయం ఏమిటంటే స్త్రీ ముఖాన్ని దాయకపోవడము నగ్నత్వమె అవుతుంది. ప్రముఖ అరబీ నిఘంటువు (అల్ ఖామూసుల్ ముహీత్ లిల్ ఫైరోజాబాది) లో (సఫర్-سفر) యొక్క మూలపదము లో రాసిఉంది: (వల్ మర్అతు కషఫత్ అన్ వజ్ హిహా ఫహియ సాఫిర్) అంటే మహిళ తన ముఖం పై నుండి వస్త్రము తొలగిస్తే నగ్న స్త్రీ అనబడుతుంది. ఇదే విధంగా ప్రముఖ విద్వాంసులు మా గురువు గౌరవనీయులు షైఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్ -రహిమహుల్లా- మజ్ మూఉల్ ఫతావా (5/224) లో ప్రస్తావించారు:

"మహిళలను నగ్నత్వం వైపుకు ఆహ్వానించడం వాస్తవానికి ఇస్లాం ధర్మం పట్ల శతృత్వం, దాని వ్యతిరేకత, ఇంకా బుద్ధి పరంగా మరియు ధర్మ పరంగా పాపకార్యము, వ్యర్ధకార్యము, కొన్ని సార్లు ఇస్లామియ బోధనలకు దూరంగా ఉండడం వలన, షరియత్ ఆదేశాల పట్ల నిర్లక్ష్యం మరియు దాని వల్ల కలిగే దుష్పరిణామం యొక్క అవగాహన లేనందున నగ్నత్వము విస్తరిస్తుంది. మరికొన్ని సార్లు దుర్బుద్ధి ఇంకా చెడు ఉద్దేశం గల కొంతమంది సిగ్గుమాలిన ఉపద్రవాలను విస్తరింపచేయడంలో ముందుంటారు, ఇలాంటి వారికి ఉత్తమ నైతికతల పట్ల

ఆసక్తి ఉండదు, ఇంకా వారి వద్ద అతివిలువైన వాటికి ఏ మాత్రం విలువ ఉండదు. ద్రోహులైనా శత్రువులు సైతం డబ్బు పుచ్చుకొని ఈర్ష అసూయ మరియు ఇస్లాం పట్ల శతృత్వం కారణంగా నగ్నత్వాన్ని ప్రచారం చేస్తున్నారు. నేను మరలా మీకు ఉపదేశిస్తున్నాను షరియత్ ఆదేశించిన పరదాను సంరక్షించుకోండి, ఇంకా కార్ డ్రైవింగ్ కు దూరంగా ఉండండి. నేను "వుజూబు తగ్తియతిల్ మర్అతి వజ్హహ్ వ తహ్రీమి ఇఖ్తిలాతిహా బిగైరి మహారిమిహా" (మహిళ తమ ముఖాన్ని కప్పడం వాజిబ్, ఇంకా పరపురుషులతో కలిసి ఉండడం హరామ్) అనే అంశం పై ఒక వ్యాసం రాశాను అది హిజ్రీ 1430 లో ప్రచురించబడింది. ఇదే విధంగా "(ముస్లిం) మహిళల! కార్ డ్రైవింగ్ యొక్క నిషేధితం ఇంకా ప్రమాదాలు" పై అనేక వ్యాసాలు రచించాను, వాటిలోని ఒక వ్యాసం "లిమాజా లా తఖూదుల్ మర్అతు అస్సయ్యారత ఫిల్ మమ్లకతిల్ అరబియ్యతిస్ సఊదియ్యహ్" (మమ్లక సౌదీ అరబ్ లో మహిళ కార్ డ్రైవింగ్ ఎందుకు చేయదు?) అనే అంశం తో హిజ్రీ 1427 లో ప్రచురించబడింది.

అల్లాహ్ తో దుఆ ఏమనగా మా అందరికీ జయవిజయాలు ఇంకా ఇహపరాల సకల సౌఖ్యాలు ప్రసాదించుగాక, ప్రతీ చోట ముస్లిం పరిపాలకుల మరియు ముస్లిం ప్రజల పరిస్థితులను చక్కదిద్దు గాక, వారికి ధర్మఅవగాహన సత్యం పై స్థిరంగా ఉండే అమూల్యమైన సంపద ప్రసాదించు గాక, నిస్సందేహగా ఆయనే అన్నీ వినే వాడు దుఆ స్వీకరించే వాడు. ఓ నా సృష్టికర్త! నీవు నా పైన, నా తల్లితండ్రులపైన అనుగ్రహించిన వరాలకు కృతజ్ఞత తెలియచేసుకోవడానికి, ఇంకా నీవు మెచ్చుకొనే కార్యాన్ని నేను చేయడానికి, నాకు సౌభాగ్యాన్ని ప్రసాదించు, నా కోసం నా సంతానాన్ని సంస్కరించు, నిస్సందేహంగా నేను నీ వైపు మరిలాను, ఇంకా నిస్సందేహంగా నేను ఆదేశాలను అవలంబించే వారిలోని వాడిని.

వ సల్లల్లాహు వ సల్లమ వ బారక అలా నబియ్యినా ముహమ్మద్ వ అలా ఆలిహి వ సహ్బిహ్

అబ్దుల్ ముహ్సిన్ బిన్ హంద్ అల్ అబ్బాద్ అల్ బద్ర్

18/09/1439 హిజ్రీ